
# నవభూమి



## జిల్లా అనుబంధం

29 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం,

# పూడిక తొలగింపు

- నీటి బిందువు - జలసింధువు శరవేగంగా మినీ చెరువుల నిర్మాణం
- సమీక్ష సమావేశంలో సింగరేణి ఛైర్మన్ బలరామ్ వెల్లడి
- 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి
- కనీస చెరువు వైశాల్యం ఒక హెక్టారు ఉండేలా చర్యలు
- సింగరేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జల వనరుల సంరక్షణ ఉద్యమం

**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి.



కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం-1లో, రామగుండం-2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం-3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది. సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన్ ఎన్.బలరామ్ తో పాటు కొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్,పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు,పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు

# నెరవేరుతున్న తుమ్మల ఆశయం

- నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా పూసుకుంట రహదారిలో
- రూ.5 కోట్లతో నిర్మించిన 3 బ్రిడ్జీల ప్రారంభం



**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట మండలం అటవీప్రాంతంలో మారుమూల గ్రామమైన పూసుకుంట గ్రామానికి ఎట్టకేలకు రహదారి నిర్మాణానానికి మోక్షం లభించనుంది. దమ్మపేట మండలంలో ఇప్పటికే మండలంలో తారురోడ్లు నిర్మించిన ఘనత మంత్రి తుమ్మలదే. అయితే పూసుకుంట గ్రామానికి చాలా కాలంగా రోడ్డు లేదు. దీనితో అక్కడి కొండరెడ్లు మంత్రి తుమ్మలను కలిసి రోడ్డుకోసం అభ్యర్థించారు. తుమ్మల స్వంత మండలంలో పూసుకుంట రహదారి నిర్మాణానానికి ఆర్ అండ్ బి మంత్రిగా పదేళ్ల కిందట రూ.25 కోట్లు మంజూరు చేశారు. అయితే నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. మధ్యలో కొంత



కాలం పాటు ఆరహదారి నిర్మాణాన్ని ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆటవీ అభ్యంతరాలతో ఆగిన నిర్మాణాన్ని తుమ్మల పూర్తీ చేసేందుకు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే పూసుకుంట రహదారి నిర్మాణం కోసం బ్రిడ్జీల కోసం మూడు నెలల కిందట క్రితం రూ 5 కోట్లు మంజూరి చేశారు. మూడు వంతెన నిర్మాణం పూర్తీ అయింది. వాటిని మంగళ వారం మంత్రి తుమ్మల ప్రారంభించనున్నారు. మంత్రి తుమ్మల చొరవతో రహదారికి ముందుగా వంతెనలు పూర్తికావడం పట్ల ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు



### భూ భారతిలో ప్రతి భూ సమస్యకు

# శాశ్వత పరిష్కారం

- నాలుగు గోడల మధ్య స్వార్థ పూరితంగా తెచ్చిన చట్టం కాదు
- భూ భారతి రైతులకు శ్రీరామరక్ష
- రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అశ్వారావుపేటలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరు

**అశ్వారావుపేట ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్థ పూరిత చట్టం కాదని, రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తున్నామని, జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలుకొని సీసీఎల్ఎ వరకు



ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ, గ్రామ పరిపాలనాధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఎంసెట్ మోడల్ పరీక్ష, మాగంటి ప్రసాద్ బాబు



**భద్రాచలం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులలో పోటీ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తు మోడల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంసెట్ మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మూడు దఫాలుగా ఈ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని 110 మంది విద్యార్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరయ్యారని అన్నారు. విద్యార్థులు మానసిక ధైర్యంతో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రసాద్ బాబు రమేష్ బాబులు విద్యార్థులకు సూచించారు . ఎంసెట్ కోచింగ్ లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారుచేసిన ప్రశ్నాపత్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ప్రభు దయాల్ ప్రోత్సాహం



**రామవరం ఏప్రిల్ 28 నవభూమి:** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 2024 లో పదవ తరగతి చదివిన హిమబిందు ఆనాడు 8.2 జిపిఏ సాధించి పేరొందిన విద్యాసంస్థ అయిన తెలంగాణ గురుకుల సంస్థలో ఇంటర్మీడియట్లో ఎంపీసీ ఉచిత సీటును సాధించింది. తండ్రి సుతారి మేస్త్రి, ఇటీవల ప్రభుత్వ%శీ% విడుదల చేసిన జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 458/470 (97 శాతం) సాధించినందున హిమబిందును ప్రోత్సహిస్తూ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ యం, ఎంఈఓ అయిన డాక్టర్ ప్రభుదయాల్ నూతన వస్త్రాలు, రాత పుస్తకాలు, క్యాష్ అవార్డును సోమవారం అందజేశారు. హిమబిందు తల్లికి సైతం చీరను బహుకరించారు. బీదరికం చదువుకు అడ్డంకి కాదని, చదివే బీదరికాన్ని తరిమేస్తుందని, విజేతగా నిలుపుతుందన్నారు. చదువే తలరాతను సైతం మార్చుతూ భవిష్యత్తును నిర్ణయిస్తుంది కావున చదువుపైనే విద్యార్థుల దృష్టి సారించాలన్నారు.

# టీజీ సెట్‌లో సత్తా చాటిన హర్షవర్ధన్

**మహాముత్తారం ఏప్రిల్28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పీకే) గ్రామానికి చెందిన మానేటి రాజు కుమారుడు మానేటి హర్షవర్ధన్ టీజీ సెట్ గురుకుల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 205 ర్యాంకు సాధించాడు. హనుమకొండ జిల్లా వర్ధన్నపేట గురుకుల పాఠశాలలో 6వ తరగతి సీటు సాధించాడు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాలలో రాష్ట్రంలో 205 ర్యాంకుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి హర్షవర్ధన్ తన ప్రతిభతో సీటు సాధించటం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షవర్ధన్ ను అభినందిస్తున్నారు.

# ఆర్చరి క్రీడలలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన

## విద్యార్థినీలను అభినందించిన ఐటీడీఏ పీవో బి రాహుల్

**భద్రాచలం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** వైజాగ్ లోని గీతం యూనివర్సిటీలో వివిధ రాష్ట్రాలు పాల్గొన్న రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడలలో ఐటీడీఏ భద్రాచలం ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా సంతోషకరమని క్రీడల యొక్క విజయాత్ర ఇంతటితో ఆగకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని భద్రాచలం ఐ టి డి ఏ కు మంచి గుర్తింపు తీసుకొని రావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన ఛాంబర్ లో ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో వైజాగ్ లో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడలలో ఆంధ్ర ప్రదేశ్,కేరళ, రాజస్థాన్, ఒరిస్సా, అండమాన్ నికోబార్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఆర్చరీ క్రీడలలో భద్రాచలం ఐటీడీఏ తరపున ఆశ్చర్య క్రీడలలో పాల్గొని బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు అనేది సహజమని ఆడే ప్రతి ఆట గెలవడానికి ప్రయత్నించాలని అన్నారు. టీం మొత్తం కలిసికట్టుగా ఉండి పీడీలు పీఈటీలు కొచులు విద్యార్థిని విద్యార్థులకు అందించిన సహాయ సహకారాలు, సలహాలు, సూచనల వలన ఇంతటి పెద్ద విజయం సాధించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు ఆర్చరీత్తోపాటు ఇష్టమైన క్రీడలలో పాల్గొని మీయొక్క ఆటను మెరుగుపరచుకొని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని అత్యధిక పథకాలు సాధించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ఐటీడీఏ భద్రాచలం, గిరిజన సంక్షేమ శాఖ కచనపల్లి క్రీడా పాఠశాల నుండి 08 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ,04 మంది పీడీ,పీఈటీస్ కోచులుతో కలిపి12 మంది రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడల్లో పాల్గొని అండర్ 19, అండర్ 20, సీనియర్, జూనియర్ బాలబాలికలు పాల్గొని క్రీడలలో విజయం సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకొని మన ఐటీడీఏ కు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా



విద్యార్థిని విద్యార్థులకు మరియు పిడి, పిఈటి, కోచులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా పాల్గొనాలని, క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజన పిల్లలు దృఢంగా మంచి మేధాశక్తి కలిగి ఉంటారని, వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా ప్రోత్సాహం అందిస్తే విజయం సాధించి మెడల్స్ సాధించి పెడతారని అన్నారు. మీకు కావాల్సిన క్రీడా మెటీరియల్స్ తప్పనిసరిగా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడలలో పాల్గొనీ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పథకాలు అందించి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగ శ్యామ్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, కోచ్ మారెప్ప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్లకు బైక్‌లు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు: ఎస్పీ

- లైసెన్స్ లేకుండానే బైకులు నడుపుతూ పట్టుబడిన 31 మంది మైనర్లు
- వారంలో 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు
- ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు 84 మంది మృతి... 686 మందికి గాయాలు
- వివరాలు వెల్లడించిన సిపి సునీల్ దత్







**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 28 :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే సదరు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి మృతికి కారణమైతే అతడికి బైక్ ఇచ్చిన యజమానికి మూడు ఏళ్లు జైలు శిక్ష, జరిమానా విధిస్తామన్నారు. లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదన్నారు. లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. లక్షలు ఖర్చుచేసి వాహనాలు కొనుగోలు చేస్తున్న యువత వాటిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. హై స్పీడుతో బైకులు నడుతున్నవారిలో మైనర్లే అధికం ఉన్నారన్నారు. ఉత్సాహంగా వాహనాన్ని నడిపే క్రమంలో ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది గడిచిన మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగగా 84 మంది మృతి చెందారని, మరో 686 మందికి గాయాలయ్యాయని పెర్కొన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ వైఖరి మార్చుకుని మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# కనివిని ఎరుగని రీతిలో వరంగల్ సభ విజయవంతం

### నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ చూడలేదు

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు



**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ సభ కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతం అయిందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు చెప్పారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయమని, తనపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తామని ఆశభావం వ్యక్తం చేశారు. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు వనమా వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు

# సిపిఎం డివిజన్ స్థాయి సమావేశానికి మండల నాయకులు



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 28 :** నేడు సోమవారం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జరుగుతున్న సిపిఎం విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు దివ్యల వీరయ్య ఆధ్వర్యంలో మండల సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున బయలు దేరి వెళ్లారు.సమావేశంలో రైతాంగ సమస్యలపైన చర్చించి నిర్ణయాలు తీసు కొని స్థానిక సమస్యలతో పాటు ఖమ్మం జిల్లాకు సంబంధించిన సాగునీరు,తాగు నీరు,ఋణమఫీ సమస్యల పైన గ్రామ స్థాయి నుండి రైతంగానికి అవగాహన కల్పిస్తూ పోరాటం నిర్వహించటకు ఈ సదస్సులు నిర్ణయాలు తీసుకుంటాయని పార్టీ,రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య అన్నారు. ఈ సదస్సుకు ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు,హనుమంతరావు,వెంకట రామయ్య, జోగయ్య,లాల,వేంకటేశ్వర్లు, ప్రభాకర్,వెంకట నారాయణ,వెంకట నారాయణ రెడ్డి, వెంకటేశ్వరరావు, కిషోర్, వెంకట నారాయణ రెడ్డి,వేముల వెంకటేశ్వరరావు, కిషోర్, వీరాంజనేయులు, రాజు తదితరులు బయలుదేరి వెళ్లారు

# ఏళ్లు గడిచిన, పూర్తికాని పంచాయతీ భవనం

**మహాముత్తారం ఏప్రిల్ 28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామ పంచాయతీ నూతన భవనం పూర్తికాకుండా నిర్మాణంలోనే ఆగిపోయిందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. జిల్లా, మండల అధికారులు పట్టించుకోకపోవడంతో భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బోర్లగూడెం గ్రామపంచాయతీకి 12 లక్షల నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం ప్రారంభించగా

భవనం నిర్మాణం మధ్యలోనే ఆగిపోయి కూలిపోయే దశకు చేరుకుందన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఈ భవనం ప్రారంభంలోనే కూలిపోయే దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనానికి కేటాయించిన నిధులు మాత్రం ఖాళీ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు రోజుల క్రితం బోర్లాగూడానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు గ్రామపంచాయతీ భావనానికి నిధులు కేటాయించి ప్రజలకు సేవలు అందుబాటులో తేవాలని వినతి పత్రాన్ని సమర్పించారు.

# కోడిపందాలు, పేకాట, బెట్టింగులకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు

- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ








**కొత్తగూడెం / దమ్మపేట ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు నిలుపుదల చేయాలి



**గుండాల ఏప్రిల్ 28 నవభూమి-** ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం గుండాల మండల కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల చట్టాలను తుంగలో తొక్కి వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టం ప్రకారము1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులు భూములు అమ్మడం కొనడం నిషేధమని చట్టం చెబుతున్నది జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఈ చట్టాలని అమలు చేయకుండా 1970 సంవత్సరం తర్వాత ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన గిరిజనేతరులను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపి చేయడం దురదృష్టకరం అని, ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు కాపాడాల్సినటువంటి ఈ అధికారులు చట్టాలను కాపాడకపోగా గిరిజనేతరల వలసలు ప్రోత్సహిస్తూ ఆదివాసీల చట్టాలు లేకుండా చేయాలని చేస్తున్నట్లుగా ఉంది. అధికార పార్టీలో ఉన్నటువంటి ఆదివాసి రాజకీయ నాయకులు కూడా వారు ఓటు బ్యాంకు కోసం ఏజెన్సీ ప్రాంత చట్టాలను అమలు కాకుండా, అమలు చేయకుండా అధికారులతో జతకట్టటం దుర్మార్గం ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు ఉన్నంతకాలం ఆదివాసీల రాజకీయాలు సెల్లు బాటలో ఉంటాయే తప్ప చట్టాలు పోయినప్పుడు ఆదివాసుల రాజకీయాలు కూడా కనుమరుగయితీ అని, ఆదివాసి రాజకీయ నాయకులు గుర్తుంచుకోవాలని కోరుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రి వారి చిత్తశుద్ధితో ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు కాపాడుతూ 1/70 చట్టాన్ని గౌరవిస్తూ వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా ఎంపిక చేయకుండా నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు

# ముగిసిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల కబడ్డీ పోటీలు

- మొదటి విజేతగా గంగుల నాచారం జట్టు



**ఏన్కూర్, నవభూమి ఏప్రిల్ 28:** మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల కబడ్డీ పోటీలు ఆదివారం అర్ధరాత్రికి ముగిసాయి. ఈ కబడ్డీ పోటీలకు 25 జట్లు హెూరాహెూరిన తలపడ్డాయి. మొదటి బహుమతి గంగుల నాచారం,. ద్వితీయ బహుమతి సూరారం,మూడో బహుమతి గోలిమిల్లు, నాలుగవ బహుమతి గంగుల నాచారం, ఐదవ బహుమతి పటాన్ తండా ,ఆరో బహుమతి చెరువు మాదారం జట్లు విజేతగా నిలిచాయి. గెలుపొందిన జట్లకు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్తి వెంకటేశ్వర్లు ,మల్కం గంగులు, పూసం సుధీర్, మాజీ సర్పంచ్ మల్లేష్, మల్కం భద్రయ్య, వాసం భీమరాజు, వరుస గోపాల్ రావు, మల్కం వినోద్ కుమార్, ఎండపల్లి సీతారాములు, తోలం వెంకటేశ్వర్లు, శివకృష్ణ, ఒక్కంతుల నాగార్జున, సాగర్, దినేష్, నరేష్, కోసం వెంకటేశ్వర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు

## బాలకృష్ణ,మందకృష్ణకు అభినందనలు



ఎర్రుపాలెం, ఏప్రిల్ 28 నవభూమి : సినీ నటు హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ ప్రకటించి ద్రౌపతి ముర్ము చేతుల మీదగా పురస్కారం అందుకున్న సందర్భంగా ఎర్రుపాలెం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమల సామేలు మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి వాసిరెడ్డి శివకుమారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణ 50 ఏళ్ల సినీ తెలుగు చలనచిత్ర రంగంలో ఎన్నో విజయాలను అందుకున్నారని అన్నారు. తన స్వశక్తితో ఎదిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బాలకృష్ణ అని కొనియాడారు సినీ కళాకారుడిగా రంగంలో చరిత్ర సృష్టించడమే కాక మూడుసార్లు తెలుగుదేశం పార్టీ నుండి హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాభిప్రాయంతో ఎన్నికయ్యారని అన్నారు. పేద ప్రజలకు సేవా లక్ష్యంగా తన తల్లి బసవతారకం పేరుతో క్యాన్సర్ హాస్పటల్ ఏర్పాటు చేసి పేదలకు అధునాతనమైన వైద్య సేవలు అందిస్తున్న బాలకృష్ణ సేవల గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ఇవ్వడం ఎంతో శుభ పరిమాణం అని వారు అన్నారు.అదేవిధంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనకు కూడా తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి భాస్కరరావు,వేముల వెంకటేశ్వరరావు, కృష్ణారావు,దేవరకొండ మోహనరావు,లాలు, వీరమాచనేని వెంకట కృష్ణారావు,మస్తాన్, నాగిరెడ్డి,కిషోర్ రెడ్డి,బొగ్గుల సత్య నారాయణరెడ్డి,కొర్లపాటి శ్రీను,తోట తిరుపతరావు, రాజా,లక్ష్మయ్య,అజ్మీర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

### సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్

### అట్టహాసంగా జలగం నగర్ వార్డు శాఖ మహాసభ



ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 28: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ సిపిఐకి పూర్వ వైభవం తీసుకువద్దామని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు.

సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వార్డు శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతం సిపిఐ పార్టీకి పెట్టని కోటగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాడిందన్నారు. కార్పోరేట్ రాజకీయాలతో వన్నె తగ్గినప్పటికీ నికార్సైన కామ్రేడ్స్ పార్టీకి రక్షణ కవచంలా ఉన్నారన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఆ ఒరవడిని కొనసాగిస్తూ ప్రజలకు ఎర్రజెండా సాక్షిగా అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. కామ్రేడ్స్ ఐక్యమత్యంగా సంఘటితమై బలీయమైన శక్తిగా అవతరించాలని పిలుపునిచ్చారు. అనంతరం 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, శాఖ కార్యదర్శిగా రావూరి రామచంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు గద్ద నాయక్, రావుల శ్రీనివాస్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు, మావోయిస్టులపై సైనికుల దాడులు ఆపాలి

### ■ న్యూడెమోక్రసీ నాయకులు కొమరం సీతారాములు




గుండాల ఏప్రిల్ 28 నవభూమి: కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనీ, కర్రెగుట్ట ను చుట్టుముట్టిన సైనిక బలగాలు వెనక్కి రావాలి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలనిమేధావులు నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకు వస్తున్న బిజెపి నరేంద్ర మోడీ-అమిత్ షా ప్రభుత్వాలు స్పందించకపోవడం సరికాదని అన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ఆదివాసీల అణచివేతను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణన్న, జిల్లా నాయకులు అరెం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, పెండకట్ల పెంటన్న, ఈసం మంగయ్య, మానాల ఉపేందర్, బానోతు లాలు, భూక్యా వెంకన్న, పాయం ఎల్లన్న, గోగ్గల శ్రీను, మోకాళ్ళ సూర్యనారాయణ, దుగ్గి శేఖర్, వాగబోయిన బుచ్చయ్య, అరెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే పోలీస్‌కి సమాచారం అందించాలి

### ■ ఇల్లెందు డిఎస్పీ చంద్రభాను





ఇల్లెందు ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి: ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూసాయి గోత్తి కోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన ఆళ్లపల్లి పోలీసులు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూసాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎల్లవేళలా ముందుంటారని, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్, ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

## వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్

- ■ కొత్తగూడెం నుంచి భారీగా తరలివచ్చిన అందరికీ అభినందనలు
- ■ కొత్తగూడెం గడ్డ... బిఆర్ఎస్ అడ్డ
- ■ నిరూపించిన బిఆర్ఎస్ శ్రేణులు
- ■ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘువేంద్రరావు



కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటమే కాక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మన్ననలు పొందిన మహావ్యక్తి అని కొనియాడారు. దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతమైయిందని పేర్కొన్నారు. తన నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ ను చూడలేదని, నభూతో నభవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయమన్నారు. తనపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తాం అని అన్నారు. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు వనమా రాఘవ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



## చింతల నాగేశ్వరరావు జ్ఞాపకార్ధం - చలివేంద్రం ఏర్పాటు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 28:** ఇటీవల మృతి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త చింతల నాగేశ్వరరావు జ్ఞాపకార్ధంగా అతని కుమారుడు ఏఐవైఎఫ్ సభ్యుడు చింతల ఉదయ్ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో చలివేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశాడు. దీనిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శాఖ సెక్రెటరీ వెంపటి సురేందర్, శ్రేణులతో కలిసి రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల నాయకులు దండి రంగారావు, వెంపటి రాము, విజయ్, ఏఐవైఎఫ్ సభ్యులు పానమాకుల కృపాకర్, పొన్నెకంటి అఖిల్, ఫణి తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి 'ఎప్‌సెట్'

### ఫార్మసీ పరీక్షకు 7, ఇంజినీరింగ్‌కు 6 కేంద్రాలు

**ఖమ్మం-నవభూమి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో చేరికలకు ఎప్ సెట్ పరీక్షలు ఈ నెల 29, 30, మే 2 నుంచి 4వ తేదీ వరకు జరుగనున్నాయి. రోజుకు రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెషన్-1, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెషన్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణ కోసం ఖమ్మం జిల్లాలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 7 కేంద్రాలు, ఇంజినీరింగ్‌కి 6 కేంద్రాలను ఎంపిక చేశారు. 29, 30 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు, మే 2 నుంచి 4వ తేదీ వరకు ఇంజినీరింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెంలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి ఒక కేంద్రాన్ని, ఇంజినీరింగ్‌కు రెండు కేంద్రాలను ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లాలో ఇంజినీరింగ్ పరీక్షకు 8,037 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షకు 3,837 మంది హాజరుకానున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఇంజినీరింగ్ పరీక్షకు 778 మంది, అగ్రికల్చల్ అండ్ ఫార్మసీ పరీక్ష 388 మంది రాయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## తరుగు లేకుండా ధాన్యం కొనాలి..

**వైరా-నవభూమి :** తరుగు తీయకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైరా వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు రైతు సంఘాలు, బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు భాగం హేమంతరావు, బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రైస్ మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందన్నారు.
వైరా మార్కెట్‌లో 20 రోజుల నుంచి ధాన్యం రాశులు పోసి కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, క్వింటాకు 5 కేజీల చొప్పున తరుగు తీయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్న జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. కాగా.. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ముజామిల్ ఖాన్, ఎస్సై భాగ్యరాజ్ అక్కడికి చేరుకొని రైతులతో చర్చలు జరిపారు. విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, తరుగు లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షుడు మల్లెంపాటి రామారావు, రైతులు హరివెంకటేశ్వరరావు, ఎస్కే సైదులు, కామినేని రవి, బెజవాడ నాగేశ్వరరావు, బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు భూక్యా వీరభద్రం, దండి సురేశ్, సింగ్ నరసింహారావు, జితేంద్రరెడ్డి, తోట రామాంజనేయులు, పోటు కళావతి పాల్గొన్నారు.

# సంబరాల్లో బాలకృష్ణ అభిమానులు

■ **మండల తెలుగుదేశం శ్రేణుల హర్షం**



**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 28 :** సినీ నటుడు హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ వ్యవస్థాపకులు నందమూరి బాలకృష్ణ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ ప్రకటించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదగా పురస్కారం అందజేసిన సందర్భంగా ఎర్రుపాలెం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమందుల సామేలు, మాజీ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు వాసిరెడ్డి శివకుమారిఆధ్వర్యంలో పార్టీశ్రేణులు సంబరాలు జరుపుకుంటూ, కేక్ కట్ చేసి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కృష్ణ 50 ఏళ్ల తెలుగు చలనచిత్ర రంగంలో ఎన్నో విజయాలను అందుకున్నారని అన్నారు. స్వశక్తితో ఎదిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బాలకృష్ణ అని కొనియాడారు. సినీ కళాకారుడిగా సినీరంగంలో చరిత్ర సృష్టించడమే కాక మూడుసార్లు తెలుగు దేశంపార్టీ నుండి హిందూపురం ఎమ్మెల్యే గా ప్రజాభిమానంతో ఎన్నికయ్యారని అన్నారు. పేద ప్రజలకు సేవే లక్ష్యంగా తన తల్లి బసవతారకం పేరుతో క్యాన్సర్ హాస్పటల్ ఏర్పాటుచేసి పేదలకు అధునాతనమైన వైద్య సేవలు అందిస్తున్న బాలకృష్ణ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ఇవ్వడం ఎంతో శుభపరిమాణం అని వారు అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనకు కూడా తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జవ్వాజి భాస్కరరావు, వేముల వెంకటేశ్వరరావు, కృష్ణారావు, దేవరకొండ మోహనరావు, లాలు, మస్తాన్ వీరమాచనేని వెంకట కృష్ణారావు, నాగిరెడ్డి, కిషోర్ రెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, కొర్లపాటి శ్రీను, తోట తిరుపతరావు, రాజా, లక్ష్మయ్య, అజ్మీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

■ **అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
■ **ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్‌లు**







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 28:** ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

■ **అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 28, నవభూమి ప్రతినిధి:** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ అర్జీలు స్వీకరించారు. ఈ సమయంలో నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామం నుండి వచ్చిన ప్రజలు, గ్రామంలో ఏ.ఎన్.ఎం.గా వైద్య సేవలు అందించిన కె. జ్యోతిని డిప్యుటేషన్ పై వేరే గ్రామానికి పంపిన విషయం పై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు ఆ ఏ.ఎన్.ఎం.ను తమ గ్రామంలోనే కొనసాగించాలని కోరారు. మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షుడు, రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు కలిగిన లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయబోయే సన్నబియ్యం సరైన తూకంతో అందించాలని కోరారు. మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన దాసరి విజయ, తన పేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో ఉన్నదని, కొంతమంది వ్యక్తులు తన పేరు ఆ జాబితా నుండి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 28 నవభూమి:** అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు చంద్రుగొండ మండల కేంద్రంలో అన్నపరెడ్డిపల్లి చంద్రుగొండ మండలాలకు చెందిన జర్నలిస్టులకు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా మహాసభలకు జర్నలిస్టులను సిద్ధం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, సంఘం సభ్యులు నేరెళ్లకుంట సుధాకర్ రావు, కుంజా వెంకటేష్, బొగ్గుల శివ నాగిరెడ్డి, ఎస్ కే జాఫర్, ఆకుల శివ, వీర రాఘవ, రమేష్, సీతారాంబాబు, రబ్బాని, ఎండి పాషా, తాలూరి రామదాసు, ప్రసాద్, శ్రావణ్ పాల్గొన్నారు

## నేటి నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర



**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 28 :** మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో ఏం చేసియున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల మహాజాతర ఉత్సవములు నేడు మంగళవారం ఘనం గా ప్రారంభించ నున్నట్లు ఆలయకమిటీ సభ్యులు,పూజారి ఎదురు నాగిరెడ్డి తెలియజేశారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవార్ల గ్రామ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఉత్సవములు ప్రారంభించనున్నట్లు తెలిపారు. 30వ తారీకు బుధవారం ఉదయం10 గంటల నుండి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు పుట్టింటి, అత్తింటివార్ల నుండి పసుపు కుంకుమలు తీసుకొని రావడం జరుగు తుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ గోవింద రాజులను గ్రామస్తుల,భక్తుల ఆధ్వర్యంలో గద్దెపైకి తీసుకురావడం జరుగుతుందన్నారు. మే1తారీకు గురు వారం ఉదయం10 గంటలకు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు గ్రామ పెద్దలు పసుపు కుంకుమలు సమర్పిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు సమ్మక్క పగటిద రాజులను మేళ తాళాలతో వేదిక పైకి తీసుకుని వస్తారని తెలిపారు. 2వ శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ సమ్మక్క సారలమ్మలకు బోనాలు,మొక్కుబడులు గ్రామస్తులు, భక్తులుచెల్లిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలనుండిసమ్మక్క,సారలమ్మ అమ్మవార్ల వనప్రవేశం జరుగుతుందని ఈ మహా జాతర ఉత్సవములకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలోవచ్చి పూజా కార్య క్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహం పొందాలని పూజారి నాగిరెడ్డి తెలిపారు.

## మండల రెవిన్యూ కార్యాలయంలో ప్రజావాణి

**కాటారం,ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో మొత్తం తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. తొమ్మిది దరఖాస్తులలో మొత్తం దరఖాస్తులు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించినవే వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బాధితుల కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఇంకా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో ఐదు కిలోల కోత

- ఆగని రైస్ మిల్లర్ల ఆగడాలు
- రైతుల దోపిడీకి రైస్ మిల్లర్లే మధ్యవర్తులు
- అందుకే మిల్లర్లపై దాడులు నిల్
- విసిగిన రైతుకు దళారుల అండ, దందా





**మల్లీడి లోకేష్ / మణుగూరు ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండల రైస్ మిల్లర్ల ఆగడాలు శృతిమించాయి. రైతులు ధాన్యం కొనుగోలులో అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వమే ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొంటున్నా దోపిడీ మాత్రమే కొనసాగుతూనే ఉన్నది. కొనుగోలు కేంద్రం నుంచి రైసు మిల్లులకు చేరే వరకు దోపిడీ చేస్తున్నారు. చివరకు రైసు మిల్లులకు చేరిన ధాన్యంలోనూ భారీగా కోతలు విధించి రైతులను నట్టేటా ముంచుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి దోపిడీ చేయడంతో రైతులు లక్షల్లో నష్టపోయారు. వివరాల్లోకి వెళితే.. జిల్లా వ్యాప్తంగా యాసంగి పంట వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఐకేపీ, పీఏసీఎస్, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ధాన్యంలో తాలూ లేకుండా తుర్పార బట్టి తూకం వేసి రైసు మిల్లులకు పంపించారు. తూకం వేసిన తరువాత ధాన్యంలోనూ రైసు మిల్లర్లు బస్తాకు 2 కిలోల చొప్పున.. క్వింటాలుకు ఐదు కిలోల వరకు కోత విధించారు. కొనుగోలు కేంద్రం నుంచి పంపించిన తూకం ట్రక్‌షీట్‌లలో కోతలను తగ్గిస్తూ రైతులకు పంపిస్తున్నారు. తూకం వేసిన రోజునే కాకుండా ఆలస్యంగా పంపిస్తుండటంతో కొందరు రైతులు గుర్తించలేకపోయారు. మరొకొందరు రైతులు గుర్తించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వింటాల్ ధాన్యం కొనుగోలులో 5 కిలోల కోత విధించడమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా కోతల పేరుతో జిల్లాలో రైసుమిల్లర్లు భారీగా దోపిడీకి పాల్పడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంలో క్వింటాల్‌కు 5 కిలోల కోత విధించడంతో మండలంలో రైస్ మిల్లర్లు కొనుగోలు చేసిన వేలలాది మెట్రిక్ టన్నుల్లో కోట్లల్లో దోపిడీ జరిగింది.

**అందుకే మిల్లర్లపై దాడులు నిల్**

ఇదిలా ఉండగా.. కొనుగోలులో సైతం రైతును దోపిడీ చేశారు. నిజానికి తూకంలో 40 కిలోల బస్తాకు సంచి బరువుగా 650 గ్రాములు అదనంగా తూకం వేయాల్సి ఉంటుంది. కానీ కొనుగోలు కేంద్రాల్లో అదనంగా మరో 100 గ్రాముల వరకు ఎక్కువగా తూకం వేశారు. హమాలీకి కూలీగా క్వింటాలుకు రూ.25 నిర్ణయించగా, రూ.35 నుంచి రూ.37.50 వరకు వసూలు చేశారు. అదనంగా హమాలిలో క్వింటాల్‌కు రూ.10 నుంచి 12.50 వరకు వసూళ్లు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు ప్రభుత్వమే రవాణా ఖర్చులను భరించాల్సి ఉంటుంది. అయితే లారీల యజమానులు రైతుల వద్ద నుంచి బస్తాకు రూ.2 నుంచి రూ.10 వరకు (క్వింటాల్‌కు రూ.5 నుంచి 25 వరకు) రైతుల నుంచి వసూళు చేశారు. తూకంలోనూ.. హమాలీ ఛార్జీల్లోనూ.. ట్రాన్స్‌ఫోర్టులోనూ.. రైతులు ఇలా దోపిడీకి గురయ్యారు. ఇవన్నీ జరిగినా రైతులు ధాన్యం కొనుగోలు చేయాలన్న ఉదేశంతో మిన్నకుండిపోయారు. చివరగా రైసుమిల్లులకు చేరిన ధాన్యంలోనూ మిల్లర్లు కోతల పేరుతో భారీ దోపిడీకి పాల్పడడంతో ట్రక్‌షీట్ వచ్చాక అసలు మోసం తెలిసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం నుంచి వసూళ్లను తట్టుకుంటే చివరికి మిల్లులకు చేరాక అదే దోపిడీతో గొల్లుమంటున్నారు.

**క్వింటా ధాన్యం ఆడితే 5 కిలోలు మాయం?**

మండలంలో రైసు మిల్లర్లు మధ్య వర్తులుగా కొందరు అధికారులు వరి పేరుతో వందలు, వేల లక్షల దోపిడీకి తెరలేపారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మిల్లుల్లో ఒక క్వింటాల్ ధాన్యం ఆడిస్తే, బాయిల్డ్ రైస్ అయితే 70 కిలోలు బియ్యం వస్తాయి. కానీ మిల్లర్లు 65 కిలోలే రికార్డుల్లో చూపించి 5 కిలోలు మాయం చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రా రైస్‌లో సాధారణం రకం అయితే క్వింటాల్ కు 65 కిలోలు బియ్యం వస్తాయి, ఫైన్ క్వాలిటీ ధాన్యం ఆడిస్తే 67 కిలోల బియ్యం వస్తాయి. ఇక్కడా రైతులకు నిండా మోసం జరుగుతోంది.. మిల్లర్లు రైతులకు, రికార్డుల్లో 60 కిలోలు బియ్యం వచ్చినట్లు చూపించి మిగతావి మాయం చేస్తున్నారని రైతులు వాపోయారు.

**మోసం, దగాలకు కేరాఫ్ ఐకేపీ కేంద్రాలు?**

ఇక ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం పెట్టిన ఐకేపీ కేంద్రాలు రైతుల శ్రమను ఆసాంతం దోచేస్తున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడ్డ రైతుకు ఎంత పంట పండినా చేసిన అప్పులకు తప్ప చేతిలో చిల్లిగవ్వ మిగలడం లేదు. ఐకేపీ కేంద్రాల్లో కొంటున్న ధాన్యంలో బస్తాకు 5 కిలోలు తేమపేరుతో, మట్టిపేరుతో 2కిలోలు, తాలు పేరుతో 2 కిలోలు, గోనెసంచి పేరుతో కిలో మాయం తీసేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అంటే మొత్తం బస్తాకు 10 కిలోలు తరుగు చూపిస్తున్నారన్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి ఈ తరుగు మిల్లర్లకు మిగులుగా ఉంటోంది. ఇలా తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యంలో అధికారులకు మరియు స్థానిక నేతలకు వాటాల రూపంలో చెల్లిస్తున్నట్లు ఆఫ్ ద రికార్డుగా మిల్లర్లే వాపోతున్నారు.

**విసిగిన రైతుకు.. దళారుల అండ'దండా**

ధాన్యం ఏ రైసు మిల్లుకు వెళ్లాలని నిర్ణయించే ట్యాగింగ్ నెల తర్వాత గానీ ఇవ్వలేదు. పాలకులు ఎప్పుడో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గంభీర ప్రకటనలు చేసినా, నెల రోజులపాటు కొనుగోళ్లే జరగలేదు. ప్రతి చివరి గింజనూ కొంటామనే మాటలకు విలువ ఉందా? విసిగి వేసారిన రైతులు అనేక జిల్లాల్లో గిట్టుబాటుధర వదిలేసి అయిన కాడికి ప్రైవేట్ మార్కెట్ కు అమ్ముకుంటున్నారు. కారు చౌకగా క్వింటాలు రూ.1700 అమ్ముకున్నారు. ఒక క్వింటాకు రైతు రూ.460 నష్టపోయారు. రైతులను తప్పుపట్టడానికి వీలేలేదు. ఆ నష్టపోయిన రైతులకు మద్దతుధర చెల్లించాలి. ప్రభుత్వమూ మిల్లర్లు కుమ్మక్కై కొనుగోళ్లు నిలిపివేస్తే రైతులు కారుచౌకగా అమ్ముతారనే భావన బలంగా వుంది. ఇన్ని ఘోరాలు జరుగుతుంటే, తెలంగాణ రైతులను గాలికొదిలి, ఈ రైతులు అన్ని బాధల నుంచి విముక్తి అయినట్లు, మిల్లర్లు అనేక సాకులతో వడ్లను వేగంగా దించుకోవడంలేదు. లారీలు సకాలంలో రావడం లేదు. లారీలు పంపాలని, వేగంగా దించుకోవాలని, దోపిడీని ఆపాలని రోజూ రైతులు రోడ్లెక్కుతూనే వున్నారు. రైతు రుణంలో ప్రీమియం కట్ అవుతున్నా, కంపెనీలు రైతులకు బీమా ఇవ్వవు. ప్రభుత్వానికి పట్టదు. నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకునే సమగ్రబీమా పథకం కావాలి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## సేవా భావంతో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 28-** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో.. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య ముందుకు సాగుతున్నారు.

**మృతుడు గాదెపాక కుమార్ కుటుంబానికి చేయూత:**

మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన, గాదెపాక కుమార్ అనారోగ్యంతో ఈ నెల 16 తేదీన మృతి చెందగా, మృతుని కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం, మృతుడు కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుని భార్య కోమలత, కుమారులు లోకేష్, రాజేష్, సోదరులు క్రిష్ణ యాకయ్య, మహేందర్, తల్లి ఐలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాలు తీస్తున్న రోడ్డుపై మురుగునీటిని తొలగించాలి

## గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వీడాలి

## మురుగు కాలవ ముందు కూర్చుని నిరసన తెలియజేసిన సిపియం



**భద్రాచలం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీ నందు డ్రైనేజీ పూడిక తీయించాలని,కొత్త డ్రైనేజీ లు నిర్మించాలని, ప్రధానంగా యజ్ఞజా స్కూలు ముందు రోడ్డుపై ప్రాణాలు తీస్తున్న మురుగు నీటిని తొలగించాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో మురుగు నీటి వద్ద కూర్చుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కాలనీలోని డ్రైనేజీలు పూడిక తీయడం లేదని, డ్రైన్లు అవసరం ఉన్న చోట నిర్మించాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఇది సరైనది కాదు అని అన్నారు. ధనికులు నివాసముంటున్న ప్రాంతాలలోనే నిధులు కేటాయింపులుగాని, డ్రైనేజీ క్లీనింగులు గాని చేస్తున్నారని పేదలు నివాసం ఉన్న ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు జరగటం లేదని విమర్శించారు. అవసరం లేని ప్రాంతాలలో, రియల్ ఎస్టేట్ దందా నడుపుతున్న వారి కోసం రోడ్లు నిర్మిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు కాలనీలలో ప్రజలకు అవసరం ఉంది అని అడుగుతున్న చోట ఎందుకు డ్రైనేజీలు, రోడ్లు నిర్మించడం లేదు అని ప్రశ్నించారు.. వర్షాకాలం రాకముందే డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు గ్రామపంచాయతీ అధికారులు నిధులు కేటాయించాలని మారుమూల కాలనీలలో ఉన్న ప్రధాన సమస్యలపై కేంద్రీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, డి కనక శ్రీ, శాఖ కార్యదర్శి కాకా రమణ సభ్యులు మంగమ్మ, చుక్కమ్మ, రాధా, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆక్యూపంక్చర్ థెరపీలో మరో ముందడుగు, సుగుణారావుకి పలువురి అభినందనలు

**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** ఆక్యుపంచర్, అక్యూప్రెషర్ సైన్స్ ప్రాక్టీస్ లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ స్థానం సంపాదించుకున్న హీలర్. సుగుణా రావు మరో సర్టిఫికెట్ అందుకోవడంతో, ఆయనను పలువురు అభినందించారు. సికింద్రాబాద్లోని వెస్ట్ మారేడుపల్లి మహర్షి యోగ సెంటర్లో, ఆదివారం ప్రముఖ ఆక్యుపంచరిస్ట్, ట్రైనర్, డాక్టర్ రవీందర్ రాజు ఆధ్వర్యంలోని స్పర్శ ఆక్యుపంక్చర్, ఆక్యుప్రస్సర్, యోగ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన ఎక్స్ట్రా ఆర్డినరీ వెస్సెల్స్ (ఇ.ఒ.వి) కోర్సును పూర్తి చేసి సర్టిఫికెట్ అందుకున్న, కొత్తగూడానికి చెందిన ప్రముఖ హీలర్ జి.సుగుణారావును పలువురి అభినందనలు అందుకున్నారు. అభినందించిన వారిలో ప్రముఖ ప్రకృతి కవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ వ్యవస్థాపకులు జయరాజు, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, స్టెప్ తెలంగాణ మేనేజర్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, మన్ కి బాత్ మొక్కల రాజశేఖర్, నవభూమి పత్రిక స్టేట్ బ్యూరో తుమ్మలపల్లి ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఎ .జి. ఎం గోనె శ్రీకాంత్, ఖైరో ప్రాక్టర్ కమలరాణి , కృతి ఆశ్రమం సభ్యులు కేహెచ్ ప్రసాద్, డాక్టర్ వెంకట్, సాగర్, శంకర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, అంబేద్కరిస్ట్ తుంపురు శివ లు ఉన్నారు. ఈ కోర్సు ద్వారా ఒరిజినల్ ఛీ, రెంటల్ ఎనర్జీ, కిడ్నీ ఎనర్జీ, మింగ్ మెన్, ఇన్ వెజిల్స్, యాంగ్ వెజిల్స్, లోయర్ బ్యాక్ పెయిన్, నీ డయగ్నోసిస్, ఫింగర్ డయాగ్నోసిస్, టోనిఫికేషన్స్, సెడేషన్స్ లపై ట్రీట్మెంట్స్ పద్ధతులను నేర్చుకోవడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భం గా అభినందనలు తెలిపిన అందరికీ సుగుణ రావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు తీవ్ర అన్యాయం

- సేవ్ మునివిపాలిటీ కన్వీనర్ జలాల్
- ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదుట ధర్నా



**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీలో 36 వార్డులలో ఉన్న మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో ఉన్న నిరుపేదలకు 807 మందికి 75 గజాల చొప్పున స్థలం గత ప్రభుత్వం ఇచ్చింది వారందరికీ ఎలాంటి కండిషన్ లేకుండా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మాజీల కౌన్సిలర్ల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. అనుమతి లేదని అనుమతి లేనిది ధర్నాలు చేయవద్దనివన్ టౌన్ పోలీసులు హెచ్చరించారు. వెన్నెల నగర్ లబ్ధిదారులకు అన్యాయం చేయాలని కొంతమంది చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు ఇళ్లు ఇస్తే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మాజీ కౌన్సిలర్ల ప్రాధాన్యత అస్సలు ఉండకూడదని ఆయన అధికారులను కోరారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైతం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. మాజీ కౌన్సిల్లర్లను ఇందిరమ్మ కమిటీల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు రామవరం ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,, ఆ ప్రాంతం వారికి ఎలాంటి హక్కు పత్రాలు లేకపోవడంతోనే ఇండ్లు మంజూరయ్యే అవకాశం కనబడడం లేదన్నారు. కొత్తగూడెం పట్టణంలో సైతం స్థలాలకు అతి తక్కువ మందికి పట్టాలు ఉండడంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో కూడా తీవ్ర అన్యాయం జరగబోతుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెన్నెల నగర్ లబ్ధిదారులకు న్యాయం చేయాలనీ కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఎంపికలు పూర్తీ చేయాలని ఆయనే విజ్ఞప్తి చేశారు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీతో ప్రత్యేక సమావేశం

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** ఎవరి ఒత్తిడికి లోను కాకుండా ఎటువంటి పక్షపాతానికి తావు ఇవ్వకుండా రాజీవ్ యువ వికాసం పథకానికి నిష్పక్షపాతంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారి జాబితా తయారు చేసే ప్రక్రియలో పాల్గొనాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్లతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీలో తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 మండలాలు, నాలుగు మున్సిపాలిటీలలో జరిగే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీలో గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల దరఖాస్తులను మండల్ లెవెల్ స్క్రీనింగ్ కమిటీతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన దరఖాస్తుదారుల జాబితా తయారు చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పథకానికి 21,792 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు నడుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో మైనర్ రిపేర్లు కానీ, మేజర్ రిపేర్లు కానీ ఏమైనా ఉంటే మీ పరిధిలోని పాఠశాలలను సందర్శించి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, ముఖ్యంగా మంచినీరు, టాయిలెట్స్, బాత్రూమ్స్, విద్యుత్ సౌకర్యం, బాలికల పాఠశాలలకు ప్రహరీ గోడ, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించే విధంగా తప్పనిసరిగా ప్రతి పాఠశాలను సందర్శించి మే 31 నాటికి ప్రతిపాదనలు తనకు సమర్పించాలని, పాఠశాలల పర్యవేక్షణ మరియు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, పాఠశాలల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించే స్పెషల్ ఆఫీసర్లకు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఆర్.సి.ఓ గురుకులం నాగార్జున రావు మరియు ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక హక్కులను,చట్టాలను రక్షించుకోవాలి
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్



**ములకలపల్లి ఏప్రిల్ 18 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాలతో సాదించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక వర్గనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. కార్మిక హక్కులు, చట్టాలను రక్షణ కు కార్మిక వర్గన్ని పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్పొరేట్,బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఎస్కే మాస్తాన్, తేజవత్ క్రాంతి, ఇర్ప నాగమణి, కీసరి సుజాత, నాగమణి, మంగమ్మ జయ, బోర్రా సుజాత మరియు పార్వతి పాల్గొన్నారు.